# కెనరా బ్యాంక్‌లో సిండికేట్ బ్యాంక్ సమ్మేళనం

## సాధారణ ప్రశ్నలు /సందేహాలు

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| ఎ | సాధారణ సందేహాలు | |
| 1 | సమ్మేళనం యొక్క లక్ష్యాలు ఏమిటి? | గౌరవనీయ ఆర్థిక మంత్రివర్యులు ఈ క్రింది లక్ష్యాలతో సమ్మేళనం యొక్క ప్రకటన చేశారు:<br>✓ కన్సాలిడేషన్ ద్వారా వృద్ధిని పెంచి పెద్ద బ్యాంక్‌లగా చేయడం<br>✓ప్రభుత్వ రంగ బ్యాంకులను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరువచేయడం<br>✓పెద్ద బ్యాంకుల ద్వారా ఋణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం<br>✓బలమైన జాతీయ ఉనికిని మరియు అంతర్జాతీయ స్థాయిని కలిగి ఉన్న బ్యాంకులగా తయారుచేయడం<br>✓ఋణ వ్యయాన్ని తగ్గించడం ద్వారా కార్యాచరణ సామర్థ్యం పెరుగుతుంది<br>✓మెరుగైన రిస్క్ అపెటిట్<br>✓మెరుగైన అనుకూలీకరణతో విస్తృత సదుపాయాలను అందించడం<br>✓మార్కెట్ నుండి వనరులను పెంచే సామర్థ్యం కలిగి ఉండటం. |
| 2 | సమ్మేళనం తరువాత ఉమ్మడి బ్యాంకు పేరు ఏమిటి? | సమ్మేళనం తరువాత బ్యాంకు 'కెనరా బ్యాంక్' అని పిలవబడుతుంది |
| 3 | ఖాతాదారునిగా నేను ఇప్పుడు ఏమైనా చేయాల్సివుందా? | ఒక ఖాతాదారునిగా మీ ప్రస్తుత బ్రాంచ్‌తో ఎప్పట్లానే లావాదేవీలు ఉంటాయి. మీకు రెండు బ్యాంకుల అన్ని బ్రాంచ్‌లు ఉత్తమమైన సేవల ను అందిస్తాయి. |
| 4 | సమ్మేళనం తరువాత కొన్ని బ్రాంచ్‌లు మూసివేయబడతాయా? | లేదు. మేము ఇప్పుడు ఏ బ్రాంచ్‌ను మూసివేయాలని అనుకోవట్లేదు. ఒకవేళ సమీప/దగ్గర దగ్గరగా నున్న బ్రాంచ్‌లను విలీనం చేయాలని నిర్ణయించుకున్నట్లయితే మీకు ముందుగా తెలియజేయబడుతుంది. |
| 5 | నా ప్రాంతంలో రెండు బ్యాంక్‌ల బ్రాంచ్‌లు ఉన్నాయి. నా బ్యాంకింగ్ సంబంధిత అభ్యర్థనను ఏ బ్రాంచ్ తీరుస్తుంది? | అన్ని బ్రాంచ్‌లలోను ఎప్పట్లానే లావాదేవీలు జరుగుతాయి. మీరు మీ ప్రస్తుత బ్యాంక్ బ్రాంచ్ ద్వారా సేవలను పొందుతారు. తదుపరి ఈ రెండు బ్యాంకులలోని వినియోగదారులందరికీ 12 పరస్పర మార్పిడి సేవలు (కెనరా బ్యాంక్‌లో సిండికేట్ బ్యాంక్‌కు సంబంధించిన సేవలు మరియు సిండికేట్ బ్యాంక్‌లో కెనరా బ్యాంక్‌కు సంబంధించిన సేవలు) అందుబాటులో ఉంచబడతాయి. |
| 6 | ఇన్నాళ్లు నా బ్రాంచ్‌తోనున్న పరస్పర సంబంధాలు ఏమవుతాయి? | మీ బ్రాంచ్‌తో మీకు ఉన్న అదే లేదా మెరుగైన పరస్పర సంబంధం కొనసాగించబడుతుంది. |
| 7 | సిండికేట్ బ్యాంకులోనున్న నా షేర్స్ పరిస్థితి ఏమిటి? | సిండికేట్ బ్యాంక్ యొక్క షేర్ హోల్డర్స్ రికార్డు తేది (23.03.2020) నాటికి కెనరా బ్యాంక్ షేర్లను రెండు బ్యాంకుల డైరక్టర్ల బోర్డు నిర్ణయించిన షేర్ ఎక్స్చేంజ్ నిష్పత్తి ద్వారా పొందుతారు. |
| 8 | ఈ సమ్మేళనం తరువాత బ్యాంకింగ్ సేవలకు సంబంధించిన మరింత/తాజా సమాచారాన్ని నేను ఎక్కడ నుండి పొందగలను? | కెనరా బ్యాంక్ మరియు సిండికేట్ బ్యాంక్‌ల రెండింటి వెబ్‌సైట్‌లు క్రమానుగతంగా సమ్మేళనం గురించి తాజా సమాచారంతో నవీకరించబడతాయి. ఏదైనా సహాయం కొరకు దయచేసి బ్యాంక్ టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి లేదా సామాజిక మాధ్యమాల ద్వారా కనెక్ట్ అవ్వండి లేదా మీ బ్రాంచ్‌ని సందర్శించండి. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు/సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 9 | ఏ బ్యాంక్‌తో ఏ బ్యాంకు కలుస్తుంది? | సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌తో కలుస్తుంది. సమ్మేళనం తరువాత ఉమ్మడి సంస్థ లేదా బ్యాంకు పేరు 'కెనరా బ్యాంక్' |
| 10 | సిండికేట్ బ్యాంక్ ప్రైవేట్ బ్యాంకా లేదా ప్రభుత్వ బ్యాంకా? | సిండికేట్ బ్యాంక్ ఒక ప్రభుత్వ రంగ బ్యాంక్ అనగా భారత ప్రభుత్వం మెజారిటీ వాటాను కలిగియున్న బ్యాంక్. |
| 11 | విలీనాలు ఎందుకు జరుగుతాయి? | ప్రపంచవ్యాప్తంగా పోటీ రుణదాతగా మారడానికి సిండికేట్ బ్యాంక్‌ను కెనరా బ్యాంక్‌లో కలపడానికి భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సమ్మేళనంతో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పి.ఎన్.బి + ఒ.బి.సి + యునైటడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా & బ్యాంక్ ఆఫ్ బరోడా (డిసెంబర్ 2019 నాటికి) తరువాత ఈ క్రొత్త బ్యాంక్ నాల్గవ అతి పెద్ద బ్యాంక్ అవుతుంది. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకుల సమ్మేళనం విస్తృత భౌగోళిక పాదముద్రను అందిస్తుంది మరియు పరిమాణం, స్థాయి, బలం యొక్క ప్రయోజనాన్ని పొందటానికి సహాయపడుతుంది. ఇప్పుడు, సంయుక్త సంస్థకు భారతదేశం అంతటా 10,396 బ్రాంచ్‌లు మరియు సుమారు 13,408 ఎ.టి.ఎమ్ ల నెట్‌వర్క్ ఉంది (కెనరా బ్యాంక్‌కు 8,837 ఎటిఎమ్ లు, 6,333 బ్రాంచ్‌లు మరియు సిండికేట్ బ్యాంకుకు 4,571 ఎటిఎమ్ లు, 4,063 బ్రాంచ్‌లు ఉన్నవి) |
| 12 | కెనరా బ్యాంక్ మరియు సిండికేట్ బ్యాంక్‌ల సమ్మేళనం వినియోగదారుని ఎలా ప్రభావితం చేస్తుంది? | కస్టమర్ కెనరా బ్యాంక్ అనే పెద్ద సంస్థ లేదా బ్యాంక్‌లో భాగం అవుతారు. ఈ కొత్త సంస్థ వలన పెరిగిన మార్కెట్ వాటాను కలిగి ఉంటారు.ఇది ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరచడానికి మరియు మరింత లాభదాయకంగా మారడానికి సహాయపడుతుంది.<br>ప్రతి బ్యాంక్ యొక్క కస్టమర్లు పెద్ద సంఖ్యలోని బ్రాంచ్‌లు మరియు ఎటిఎమ్ నెట్‌వర్క్ ద్వారా ప్రయోజనం పొందుతారు, క్రెడిట్ సౌకర్యాలను మరియు విస్తృత శ్రేణి ఉత్పత్తులు మరియు సేవలను పొందుతారు.<br>ఈ సంయుక్త సంస్థకు భారతదేశం అంతటా సుమారుగా 10,396 బ్రాంచ్‌లు, 13408 ఎటిఎమ్‌లు ఉన్నవి. వినియోగదారులు విస్తృత ఉత్పత్తుల & సేవల నుండి కూడా ఎంచుకోవచ్చు. ఈ సంయుక్త సంస్థ ఇప్పుడు దేశంలో నాల్గవ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్‌ల విలీనం లేదా సమ్మేళనం విస్తృత భౌగోళిక పాదముద్రను అందిస్తుంది మరియు పరిమాణం, స్థాయి మరియు బలం యొక్క ప్రయోజనాన్ని పొందటానికి సహాయపడుతుంది<br>**ఈ సమ్మేళనం వలన అనేక ఫలితాలు చేకూరతాయి:**<br>✓మెరుగైన ధరలతో విస్తృత స్థాయి సేవలు మరియు ఉత్పత్తులు<br>✓విస్తృత నెట్‌వర్క్ కారణంగా మరింత మెరుగైన సేవలు లభ్యమవుతాయి<br>✓ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందించడానికి మొదటి వరుసలో ఎక్కువ సంఖ్యలో సిబ్బందిని కేటాయించడం వలన నాణ్యమైన సేవలు లభ్యమవుతాయి<br>✓సంపద నిర్వహణకు మరిన్ని అవకాశాలు<br>✓అదనపు సదుపాయాలు |
| 13 | కెనరా బ్యాంక్ / సిండికేట్ బ్యాంక్‌లకు ఎన్ని బ్రాంచ్‌లు ఉన్నాయి? | కెనరా బ్యాంక్‌కు భారతదేశంలో 6,328 బ్రాంచ్‌లు మరియు విదేశాలలో 5 బ్రాంచ్‌లు కలిగి ఉన్నవి.<br>సిండికేట్ బ్యాంక్‌కు భారతదేశంలో 4,062 బ్రాంచ్‌లు మరియు విదేశాల (యుకె)లో 1 బ్రాంచ్ కలిగి ఉన్నవి. |
| 14 | సిండికేట్ బ్యాంక్ మూసివేయబడుతుందా? | లేదు. సిండికేట్ బ్యాంక్ కెనరా బ్యాంక్‌తో సమ్మేళనం చేయబడుతుంది. సమ్మేళనం తరువాత బ్యాంకును 'కెనరా బ్యాంక్' అని పిలవబడుతుంది |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| బి | జనరల్ బ్యాంకింగ్ సంబంధిత ప్రశ్నలు | |
| 15 | నేను సిండికేట్ బ్యాంక్‌లోని నా అకౌంట్‌ను మూసివేయాలా? | మీ అకౌంట్‌ను మూసివేయవలసిన అవసరం లేదు. సిండికేట్ బ్యాంకులో ఉన్న మీ అకౌంట్ కొనసాగుతుంది. |
| 16 | నా అకౌంట్ నెంబర్ మారుతుందా? | లేదు. ఇప్పటికే ఉన్న అకౌంట్ నెంబరు కొనసాగుతుంది. ముందస్తు నోటిసుతో ఏదైనా మార్పు చేయబడుతుంది. |
| 17 | నా అకౌంట్ ఇతర వివరములు మారుతాయా? | లేదు. IFSC, MICR మొదలైన ఖాతా వివరాలు ఉన్నట్టే కొనసాగుతాయి.ఈ విషయంలో ఏదైనా మార్పు ఉంటే ముందుగానే తెలియజేయబడుతుంది. |
| 18 | నా కె.వై.సి డాక్యుమెంట్లను మరోసారి తిరిగి సమర్పించాల్సిన అవసరముందా? | మీ బ్రాంచ్ రికార్డులో మీ KYC ఇప్పటికే నవీకరించబడితే, మీరు మీ KYC పత్రాలను మరోసారి తిరిగి సమర్పించాల్సిన అవసరం లేదు. |
| 19 | ఇప్పటికే ఉన్న ఖాతాదారుల అకౌంట్ నెంబరు మరియు ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్ మార్చబడుతుందా? | మార్పు తెలియజేయబడి ప్రకటించబడే వరకు ప్రస్తుత అకౌంట్ నెంబరు, IFSC కోడ్ మరియు MICR కోడ్ వివరములు, ఇతర గుర్తింపు వివరములు మరియు బ్రాంచ్ అదేవిధంగా కొనసాగుతాయి. ఈ విషయంలో ఏదైనా మార్పు ఉంటే ముందుగానే తెలియజేయబడుతుంది |
| 20 | నాకు రెండు బ్యాంకులలో అకౌంట్లు ఉన్నవి, దానిలో ఒక అకౌంట్‌ను మూసివేయవలసిన అవసరం ఉందా? | లేదు. రెండు బ్యాంకులలోని అకౌంట్లు కొనసాగుతాయి. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, ఒక కస్టమర్ వారి అకౌంట్ల సంఖ్యతో సంబంధం లేకుండా ఒకే కస్టమర్ ఐడి మాత్రమే కలిగి ఉండాలి. ఈ విషయంలో ఏదేని మార్పు ఉంటే ముందుగానే తెలియచేయబడుతుంది |
| 21 | నాకు క్రొత్త చెక్‌బుక్/ఎటిఎమ్ కార్డు వస్తుందా మరియు ఇప్పటికే ఉన్న చెక్‌బుక్/ఎటిఎమ్ కార్డు ఏమవుతుంది? | ఇప్పటికే ఉన్న ఎటిఎమ్ కార్డు మరియు చెక్‌బుక్స్‌ను ఉయోగించవచ్చు.ఈ విషయంలో ఏదేని మార్పు ఉంటే ముందుగానే తెలియచేయబడుతుంది |
| 22 | కెనరా బ్యాంకు/సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్‌లలో నా పాస్‌బుక్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చా? | ప్రస్తుతానికి పాస్‌బుక్ నవీకరణ సంబంధిత బ్యాంకు బ్రాంచ్ వద్ద మాత్రమే జరుగుతుంది.సమ్మేళన బ్యాంక్ ఏ బ్రాంచ్‌నుండైనా అకౌంట్ స్టేట్‌మెంట్ పొందగలరు. |
| 23 | నేను సిండికేట్ బ్యాంక్ ఖాతాదారునిగా కెనరాబ్యాంక్ బ్రాంచి నుండి చెక్‌బుక్ ఉపయోగించకుండా నగదును విత్‌డ్రా చేసుకోగలనా? | లేదు. నగదు విత్‌డ్రా కోసం వినియోగదారులు చెక్కులను ఉపయోగించాలి. వారు ఏ బ్యాంక్ యొక్క ఎటిఎమ్‌లలోనైనా డెబిట్ కార్డులను ఉపయోగించవచ్చు |
| 24 | నేను కెనరాబ్యాంక్ మరియు సిండికేట్ బ్యాంక్ ఏదైనా బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయవచ్చా? | అవును |
| 25 | నా అకౌంట్ సిండికేట్ బ్యాంకులో ఉంది, నేను కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లలో లావాదేవీలు చేయగలనా? | అవును. తేది 01.04.2020 నుండి ఈ క్రింది పరస్పర మార్పిడి సేవలు (కెనరా బ్యాంక్‌లో సిండికేట్ బ్యాంక్‌కు సంబంధించిన సేవలు మరియు సిండికేట్ బ్యాంక్‌లో కెనరా బ్యాంక్‌కు సంబంధించిన సేవలు) అందుబాటులో ఉంటాయి.<br>1. నగదు విత్‌డ్రా, 2. క్యాష్ డిపాజిట్, 3. ఫండ్స్ ట్రాన్స్‌ఫర్, 4. లోను రీపేమెంట్, 5. సేవింగ్స్ అకౌంట్ తెరుచుట, 6. చెక్‌బుక్ రిక్వెస్ట్, 7. స్టాప్ పేమెంట్ ఆఫ్ చెక్, 8. హాట్ లిస్టింగ్ డెబిట్/ క్రెడిట్ కార్డులు, 9. ఫిర్యాదుల నమోదు, 10. అకౌంట్ స్టేట్‌మెంట్ జనరేషన్ 11. లోన్ అకౌంట్ స్టేట్‌మెంట్, 12. బ్యాలెన్స్ ఎంక్వైరీ. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 26 | నా అకౌంట్‌లో ఏదైనా క్రొత్త సర్వీసు ఛార్జీలు వసూలు చేయబడతాయా? | విలీనం ఫలితంగా వినియోగదారులకు సర్వీసు ఛార్జీలు ఏకీకృతం అయ్యాయి. సవరించిన సర్వీసు ఛార్జీలు ఇప్పటికే సంబంధిత బ్యాంకుల వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయబడ్డాయి |
| 27 | నా కస్టమర్ ఐడి అలానే ఉంటుందా? | అవును. ఏదేమైనా, భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, ఒక కస్టమర్ వారి ఖాతాల సంఖ్యతో సంబంధం లేకుండా ఒకే కస్టమర్ ఐడి (కస్టమ్ - ఐడి) మాత్రమే కలిగి ఉండాలి. ముందస్తు నోటీసుతో ఏదైనా మార్పు చేయబడుతుంది |
| 28 | నా డిపాజిట్ అకౌంట్లపై వడ్డీ రేట్లలో ఏవైనా మార్పు ఉంటుందా? | లేదు. ఎస్బి/ఆర్డి/టర్మ్ డిపాజిట్ల ప్రస్తుత వడ్డీ రేటు మెచ్యూరిటీ వరకు కొనసాగుతుంది. సమ్మేళనం తరువాత వడ్డీ రేట్లలో ఏదైనా మార్పులు ఉన్నట్లయితే, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మరియు బ్రాంచ్‌లలో ప్రదర్శించబడుతుంది |
| 29 | సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్‌లు కెనరా బ్యాంకులో విలీనం అవుతున్నాయి, తద్వారా బ్రాంచ్‌ల ప్రదేశం మారుతుందా? | ప్రస్తుతానికి, బ్రాంచ్‌ల స్థానంలో ఎటువంటి మార్పు లేదు. ఏదైనా మార్పు ఉంటే, మీకు ముందుగానే తెలియజేయబడుతుంది |
| 30 | కెనరా బ్యాంక్ బ్రాంచ్ విలీనం అవుతున్న సందర్భంలో లాకర్లు మార్చబడతాయా? | సమీపంలో ఉన్న బ్రాంచ్‌లను విలీనం చేయాలని మేము నిర్ణయించుకుంటే, అటువంటి బ్రాంచ్‌లలో లాకర్లు ఉన్న వారందరికీ సమీపంలోని బ్రాంచ్‌లో లాకర్లు కేటాయించబడతాయి |
| 31 | మార్చి 2020 కొరకు ఫారం-16ఎ ఏ బ్యాంకు బ్రాంచ్‌లో లభిస్తుంది? | ఫారం 16ఎ కోసం దయచేసి మీ బేస్ బ్రాంచ్‌ను సందర్శించండి |
| 32 | సమ్మేళనం తరువాత రిటైల్ టర్మ్ డిపాజిట్లపై రెండు కోట్ల వరకు విత్‌డ్రాపై పీనల్ వడ్డీ పడుతుందా? | అవును |
| 33 | సమ్మేళనం బ్యాంకులో మీరిన డిపాజిట్లపై చెల్లించు వడ్డీ ఎంత? | అమలులోనున్న సేవింగ్స్ బ్యాంకు రేట్ వర్తిస్తుంది |
| 34 | బ్యాంక్ యొక్క అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లపై ఏ బ్యాంకు బ్రాంచ్‌కు క్లెయిమ్ చేయాలి? | అటువంటి క్లెయిమ్‌లును మీ బేస్ బ్రాంచ్‌లో చేయాలి. |
| 35 | సమ్మేళన బ్యాంకులో డిపాజిట్ యొక్క ఆటో రెన్యువల్ అందుబాటులో ఉంటుందా? | అవును. మీ బేస్ బ్రాంచ్ వద్ద నమోదు చేసిన కాంట్రాక్ట్ ప్రకారం రెన్యువల్ ఆటోమెటిక్‌గా అవుతుంది.బ్యాంక్ ఉపసంహరించుకున్న టాక్స్ సేవర్ డిపాజిట్లు, క్యాపిటల్ గెయిన్ అకౌంట్ డిపాజిట్లు మరియు ఇతర డిపాజిట్ ప్రొడక్ట్స్, ఎఫ్‌సిఎన్ఆర్ డిపాజిట్లు మొదలుగున్నవి కాకుండా. |
| 36 | రెండు కోట్ల కంటే ఎక్కువ బల్క్ డిపాజిట్లపై సమ్మేళన బ్యాంకులో పీనల్ కట్ ఉంటుందా? | లేదు, వర్తించదు |
| 37 | ఏదైనా బ్యాంకు వడ్డీ రేటు వివాదం కొరకు ఎవరిని సంప్రదించాలి? | దయచేసి బేస్ బ్రాంచ్ లేదా కాల్‌సెంటర్‌ను సందర్శించండి లేదా మీ ఫిర్యాదులను పరిష్కారం కొరకు **Grievance Redressal** పోర్టల్‌లో నమోదు చేయండి. |
| 38 | నేను నా అకౌంట్‌ను జాయింట్ అకౌంట్‌కు మార్చాలి అనుకుంటున్నాను, ఈ సమ్మేళన బ్యాంకు ఏదైన బ్రాంచ్‌లలో చేయగలనా? | దయచేసి మీ బేస్ బ్రాంచ్‌ను సందర్శించండి. |
| 39 | క్రొత్త అకౌంట్లను తెరవడానికి కెవైసి డాక్యుమెంట్లు అవసరమా? | లేదు, రెగ్యులేటర్/ప్రభుత్వం అమలు చేసిన మార్పులకు లోబడి ప్రస్తుత మార్గదర్శకాలు కొనసాగుతాయి. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 40 | విలీనం తరువాత అవే టోల్‌ఫ్రీ నెంబర్లు ఉంటాయా? | అవును, విలీనం తర్వాత టోల్ ఫ్రీ సంఖ్యలు అలాగే ఉంటాయి. సమ్మేళనం తరువాత ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసే పనిలో కూడా ఉన్నాము. |
| 41 | సిండికేట్ బ్యాంక్ కస్టమర్ కేర్ నెంబరు వేరుగా ఉంటుందా లేదా నేను అదే టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చా? | మీరు రెండు నెంబర్లకు కాల్ చేయవచ్చు. |
| 42 | అకౌంట్ నెంబరు మొదలైన వాటిలో మార్పు వచ్చిన తరువాత ఇన్‌కంట్యాక్సు డిపార్టుమెంట్ వంటి వివిధ విభాగాల నుండి వచ్చు రిఫండ్ విషయంలో ఏమి జరుగుతుంది? | ప్రస్తుత అకౌంట్ నెంబరు, **IFSC** కోడ్ మరియు **MICR** కోడ్ వివరములు మరియు బ్రాంచ్ యధావిధిగా కొనసాగుతాయి. ఈ విషయంలో ఏదైనా మార్పు ఉంటే ముందుగానే తెలియజేయబడుతుంది. మీ ప్రస్తుత అకౌంట్‌లోనే రిఫండ్ చేయబడుతుంది. |
| 43 | విత్‌డ్రా లేదా ఫండ్ ట్రాన్స్‌ఫర్ కొరకు నేను ఇప్పటికే ఉన్న పిన్ నెంబరును ఉపయోగించవచ్చా? | అవును. |
| 44 | సిండికేట్ బ్యాంకు ఎటిఎమ్‌లో నా పిన్ నెంబరును మార్చవచ్చా? | అవును, అవసరమైతే మీరు మార్చవచ్చు. |
| 45 | నా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌లోని అకౌంట్ బ్యాలెన్స్ పొందవచ్చా? | అవును. |
| 46 | సిండికేట్ బ్యాంకు కస్టమర్‌నైన నేను మొబైల్ నెంబరును కెనరా బ్యాంకు వద్ద రిజిష్టర్ చేయగలనా? | అవును. |
| 47 | సిండికేట్ బ్యాంకు కస్టమర్‌నైన నేను లోను అకౌంట్ వివరాలను సిండికేట్ బ్యాంకు వద్ద పొందవచ్చా? | అవును. |
| 48 | సిండికేట్ బ్యాంకులో రిజిష్టర్ చేయబడిన నా మెయిల్ ఐడికు మీరు స్టేట్‌మెంట్ పంపగలరా? | అవును. |
| 49 | నేను సిండికేట్ బ్యాంకు కస్టమర్‌ను, కెనరా బ్యాంక్‌నుండి నేను చెక్‌బుక్ పొందగలనా? | దయచేసి మీ బేస్ బ్రాంచ్‌ను సంప్రదించండి. మరియు ఎవైనా మార్పులు నిర్ణీత సమయంలో తెలియజేయబడతాయి. |
| 50 | నేను సిండికేట్ బ్యాంకు కస్టమర్‌ను, నా డెబిట్ లావాదేవీకు ఎస్ఎమ్ఎస్ పొందగలనా? | అవును. కస్టమర్ యొక్క డెబిట్ ట్రాన్సక్షన్ లిమిట్ బట్టి ఉంటుంది. |
| 51 | నేను సిండికేట్ బ్యాంకు కస్టమర్‌ను, నా అకౌంట్ బ్లాక్ చేయబడింది. నేను కాల్ సెంటర్ అన్‌బ్లాక్ సదుపాయాన్ని పొందవచ్చా? | దయచేసి మీరు అకౌంట్ కలిగియున్న బ్రాంచ్‌ను సందర్శించండి |
| 52 | నా సిండికేట్ బ్యాంకు కార్డు పోయింది. మీరు నా కార్డును హాట్‌లిస్ట్ చేయగలరా? | అవును |
| 53 | సిండికేట్ బ్యాంక్‌లోని అకౌంట్ ఉన్న సిపిజిఆర్ఎస్ ద్వారా నా ఫిర్యాదును సమర్పించవచ్చా? | అవును, మీరు ఫిర్యాదు చేయవచ్చు. మరియు రెండు బ్యాంక్‌లకు సిపిజిఆర్ఎస్ ప్యాకేజీ కొనసాగుతుంది. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 54 | సిండికేట్ బ్యాంక్‌లోని నా ఎస్‌బి/సిఎ/టిడి డిపాజిట్ అకౌంట్లపై కెనరాబ్యాంకు వద్ద నామినేషన్ మార్చవచ్చా? | దయచేసి మీరు అకౌంట్ కలిగియున్న బ్రాంచ్‌ను సందర్శించండి. |
| 55 | విలీనం తరువాత నేను ఆన్‌లైన్ ద్వారా సేవింగ్ అకౌంట్‌ను తెరువగలనా? | అవును |
| 56 | నాకు సిండికేట్ బ్యాంకులో హౌసింగ్ లోను ఉన్నది, నేను కెనరా బ్యాంకు నుండి ఇంటరెస్ట్ సర్టిఫికేట్‌ను పొందవచ్చా? | దయచేసి మీరు అకౌంట్ కలిగియున్న బ్రాంచ్‌ను సందర్శించండి. |
| 57 | సిండికేట్ బ్యాంకులోని డిపాజిట్లుపై కెనరాబ్యాంకు వద్ద ఫారం-15జి/హెచ్ సమర్పించవచ్చా? | దయచేసి మీరు అకౌంట్ కలిగియున్న బ్రాంచ్‌ను సందర్శించండి. |
| 58 | సిండికేట్ బ్యాంకులో లాకరు సదుపాయంతో నాకు అకౌంట్ ఉంది, నా ఇంటికి దగ్గరలో ఉన్న కెనరా బ్యాంకులో లాకరు సౌకర్యం పొందవచ్చా? | అవును, బ్రాంచ్‌లో లాకర్లు అందుబాటులో ఉన్నట్లయితే మీరు లాకరు సౌకర్యాన్ని పొందవచ్చు |
| **సి** | **డిజిటల్ ఛానల్స్ & కార్డు సంబంధిత విషయాలు** | |
| 59 | నేను క్రొత్త డెబిట్ కార్డు కోసం ధరఖాస్తు చేస్తే లేదా నా ప్రస్తుత సిండికేట్ బ్యాంక్ కార్డును తిరిగి ఇస్తే నేను ఏ కార్డు & వేరియంట్‌ను అందుకుంటాను? | తేది 1 ఏప్రియల్ 2020 నుండి సమ్మేళనం బ్యాంకు ద్వారా అన్ని కార్డులు జారీ చేయబడతాయి |
| 60 | సిండికేట్ బ్యాంకు నుండి పొందిన క్రెడిట్ కార్డుకు ఏమవుతుంది? | బకాయిలు లేని అన్ని సిండికేట్ బ్యాంక్ క్రెడిట్ కార్డులు ప్రస్తుత కార్డు పరిమితి ప్రకారం కెనరా బ్యాంక్ కార్డులతో భర్తీ చేయబడతాయి.సరైన ముందుస్తు సమాచారం ఇచ్చిన తరువాత కెనరా బ్యాంక్ క్రెడిట్ కార్డులను నియమ నిబంధనలు మరియు షరతులు దానిపై వర్తిస్తాయి.బకాయిలు క్లియర్ అయిన తర్వాత క్రెడిట్ కార్డులు (చెల్లింపు కోసం బకాయిలు) కెనరా బ్యాంక్ కార్డులతో భర్తీ చేయబడతాయి. |
| 61 | కార్డులో పొందిన పాయింట్లు మరియు లాయల్టీ రివార్డుల గురించి ఏమిటి? | డెబిట్ కార్డు: సిండికేట్ బ్యాంక్‌లోని డెబిట్ కార్డులకు రివార్డ్ పాయింట్ సౌకర్యం అందుబాటులో లేదు.<br>క్రెడిట్ కార్డు: రి-కార్డింగ్ ప్రక్రియలో క్రెడిట్ కార్డు అకౌంట్‌కు రివార్డ్ పాయింట్లు రిడీమ్ చేయబడతాయి మరియ జమ చేయబడతాయి, కార్డు హోల్డర్‌కు తెలియజేయబడుతుంది |
| 62 | సిండికేట్ బ్యాంకులో పొందిన ప్రీపెయిడ్ కార్డులకు ఏమవుతుంది? | ముందస్తు నోటీసు, వినియోగదారుల నుండి సమ్మతి తీసుకున్న తరువాత మాత్రమే సిండికేట్ బ్యాంక్ నుండి పొందిన ప్రీపెయిడ్ కార్డులు కెనరా బ్యాంక్ కార్డుతో భర్తీచేయబడతాయి |
| 63 | సిండికేట్ బ్యాంకు పొందిన అంతర్జాతీయ ట్రావెల్ ప్రీపెయిడ్ కార్డులకు ఏమవుతుంది? | ముందస్తు నోటీసు, వినియోగదారుల నుండి సమ్మతి తీసుకున్న తరువాత మాత్రమే సిండికేట్ బ్యాంక్ నుండి పొందిన ఇంటర్నేషనల్ ట్రావెల్ ప్రీపెయిడ్ కార్డులు కెనరా బ్యాంక్ కార్డుతో భర్తీచేయబడతాయి. |
| 64 | సిండికేట్ బ్యాంకు & కెనరా బ్యాంకు రెండింటి వినియోగదారులు ఈ రెండు బ్యాంకుల శాఖలలో UPI, AEPS, IMPS మొదలైన ఫండ్ ట్రాన్స్‌ఫర్ సేవలను అదనపు ఖర్చు లేకుండా ఉచితంగా ఉపయోగించవచ్చా? | సిండికేట్ బ్యాంక్ మరియు కెనరా బ్యాంక్ ఖాతాదారులు, నిబంధనలు మరియు షరతుల ప్రకారం నిధుల బదిలీ సేవలను ఒకే సంస్థగా పొందవచ్చును. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 65 | సిండికేట్ బ్యాంక్ కస్టమర్లు ఎస్ఎంఎస్/స్టేట్‌మెంట్ మొదలైనవి పొందడానికి మొబైల్ నెంబరు లేదా ఇ-మెయిల్‌ను కెనరా బ్యాంక్‌లో రిజిష్టర్ చేయాలా? | లేదు, సిండికేట్ బ్యాంక్ కస్టమర్లు తమ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడిలను మళ్లీ నమోదు చేయవలసిన అవసరం లేదు, అల ర్ట్‌లు ఎప్పటిలాగానే వస్తుంటాయి. |
| 66 | కెనరా బ్యాంకు నుండి సిండికేట్ బ్యాంక్‌కు RTGS/NEFT ఛార్జీలు ఏమిటి? | సమ్మేళనం తరువాత, సిండికేట్ బ్యాంక్ నుండి కెనరాబ్యాంక్‌కు RTGS/NEFT లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు విధించబడవు మరియు అవి ఇంటర్రా-బ్యాంక్ ట్రాన్సక్షన్స్ (ఒకే బ్యాంకులో లావాదేవీలు కాబట్టి). |
| 67 | ఫీజు లేకుండా నేను ఎక్కడైనా ఎటిఎమ్‌లను ఉపయోగించగలనా? | మీరు 2 బ్యాంకుల యొక్క ఏదేని ఏటిఎమ్‌లను ఉపయోగించవచ్చు, ఏ టిఎమ్ లావాదేవీల ఛార్జీలు విధించబడవు |
| 68 | సమ్మేళనం తరువాత నా ప్రస్తుత డెబిట్/ క్రెడిట్ కార్డును ఉపయోగించడం కొనసాగించవచ్చా? | అవును. కార్డులు పనిచేస్తూనే ఉంటాయి మరియు ఏవైనా మార్పులు ఉంటే ముందుగానే తెలియజేయబడతాయి |
| 69 | నేను సిండికేట్ బ్యాంక్ కస్టమర్‌ను అయితే, కెనరా బ్యాంకుకు అనుకూలంగా ఇసిఎస్ మేండేట్/చెక్కులను మార్చవలసిన అవసరం ఉందా? | లేదు, వినియోగదారులు ఇప్పటికే ఉన్న ఇసిఎస్ మేండేట్ లేదా పోస్ట్-డేటెడ్ చెక్కులను మార్చాల్సిన అవసరం లేదు. ఏదైనా మార్పు, అవసరమైతే ముందస్తు నోటిసుతో చేయబడుతుంది |
| 70 | మొబైల్ బ్యాంకింగ్/ఇంటర్నెట్ బ్యాంకింగ్/ UPI/BBPS/BHIM/ప్రీపెయిడ్ కార్డులు వంటి డిజిటల్ బ్యాంకింగ్ ఛానల్స్ ఏమవుతాయి? | ఏ ప్రకియలోను మార్పు లేదు. రెండు బ్యాంకుల దరఖాస్తులన్నీ అలాగే కొనసాగుతాయి. బ్యాంకుల యొక్క అన్ని దరఖాస్తులు వినియోగదారులకు సేవ చేయడానికి కొనసాగుతాయి. ఏవైనా మార్పులు జరిగితే, మేము కస్టమర్లకు ముందుగానే తెలియజేస్తాము |
| 71 | కెనరా బ్యాంక్ మరియు సిండికేట్ బ్యాంక్ ఖాతాల మధ్య ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ఫండ్ ట్రాన్స్‌ఫర్ చేయగలుగుతారా? | కెనరా బ్యాంక్ మరియు సిండికేట్ బ్యాంక్ ఖాతాల మధ్య నిధుల బదిలీ ఇంటర్రా-బ్యాంక్ నిధుల బదిలీ (ఒకే బ్యాంకులోని వేర్వేరు ఖాతాల మధ్య నిధుల బదిలీ)గా పరిగణించబడుతుంది |
| **డి** | **లోను సంబంధిత విషయాలపై ప్రశ్నలు** | |
| 72 | సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్‌లను సందర్శించడం ద్వారా కస్టమర్లు తమ కెనరా బ్యాంక్ OD/OCC అకౌంట్ల నుండి క్యాష్‌ను విత్‌డ్రా చేసుకోగలరా? | లేదు, OD/OCC అకౌంట్ల నుండి క్యాష్ విత్‌డ్రా హోమ్ బ్రాంచ్‌కు మాత్రమే పరిమితం చేయబడింది |
| 73 | రెండు బ్యాంకుల సమ్మేళనం నా లోను అకౌంట్ ప్రస్తుత నియమ నిబంధనలను ప్రభావితం చేస్తుందా? | ఇప్పటికే ఉన్న రుణ సదుపాయాల యొక్క ఏదైనా నిబంధనలు మరి యు షరతులలో తక్షణ మార్పులు ఉండవు. ఏదేమైనా, సమ్మేళనం బ్యాంక్ యొక్క మార్గదర్శకాలు/విధానాల ద్వారా సదుపాయాలు నిర్వహించబడతాయి. నిబంధనలు మరియు షరతులలో ఏవైనా మార్పులు ఉంటే ముందుగానే తెలియజేయబడతాయి. ఏదేమైనా, వడ్డీ రేటుకు సంబంధించి, టర్మ్ లోన్స్ విషయంలో రీసెట్ నిబంధనతో, ప్రస్తుత ఆ తేది వరకు కొనసాగుతుంది. వర్కింగ్ క్యాపిటల్ రుణాల విషయంలో, ప్రస్తుత వడ్డీ రేటు తదుపరి పునరుద్ధరణ వరకు ఉంటుంది. |
| 74 | ఒక కస్టమర్ సిండికేట్ బ్యాంక్ మరియు కెనరా బ్యాంక్ రెండింటిలోను లోను అకౌంట్లను కలిగి ఉంటే ఏమి జరుగుతుంది? | ప్రస్తుత నిబంధనలు మరియు షరతుల ప్రకారం రెండు ఋణ సౌకర్యాలు కొనసాగుతాయి. సమ్మేళనం తరువాత, రెండు ఋణాలు ఏక గవాక్ష విధానం ద్వారా సేవలు అందించబడతాయి. ఈ విషయంలో ఏదైనా మార్పు ఉంటే ముందుగానే తెలియజేయబడుతుంది |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 75 | సిండికేట్ బ్యాంక్/కెనరా బ్యాంకులో జమచేసిన నా కొలెట్రాల్ డాక్యుమెంట్లను నేను సులభంగా తిరిగి పొందగలనా? | సిండికేట్ బ్యాంక్ లేదా కెనరా బ్యాంక్‌లో తనఖా పెట్టిన టైటిల్ డీడ్‌లు మరియు ఇతర డాక్యుమెంట్లు సురక్షితంగా ఉంటాయి మరియు మీరు సులభంగా తిరిగి పొందగలుగుతారు |
| 76 | సమ్మేళనం తరువాత నా OD/లోను పునరుద్ధరణకు ఏమి జరుగుతుంది? | OD/లోను పునరుద్ధరణ/మెరుగుదల వర్తించే సాధారణ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుంది |
| 77 | కష్టమర్లు కెనరా బ్యాంకు యొక్క లోను అకౌంట్లకు సిండికేట్ బ్యాంక్ వెబ్‌సైట్/మొబైల్ అప్లికేషన్ ద్వారా ఇఎమ్ఐ చెల్లించగలరా? | లేదు |
| 78 | పంట ఋణాలకు సంబంధించి రైతులు వడ్డీపై ఉపసంహరణను కొనసాగిస్తారా? | అవును, వడ్డీ ఉపసంహరణను పొందటానికి అర్హత ఉన్న రైతులు సమ్మేళన సంస్థలో మరియు భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రయోజనాన్ని పొందడం కొనసాగుతుంది. |
| 79 | కెనరా బ్యాంకులో అందుబాటులో లేని, సిండికేట్ బ్యాంక్‌నుండి ఋణం పొందిన ఒక నిర్దిష్ట MSME పథకం పరిస్థితి ఏమిటి? ఆ లోను అటువంటి కెనరాబ్యాంకు యొక్క ఇతర పథకంగా మార్చబడుతుందా? | లేదు. తదుపరి పునరుద్ధరణ/సమీక్ష వరకు అనుమతించబడిన మంజూరు నిబంధనలు మరియు షరతుల ప్రకారం లోను కొనసాగుతుంది. |
| 80 | సిండికేట్ బ్యాంకు అనుమతించిన రాయితీ వడ్డీ రేటు/ఇతర ఛార్జీలు సమ్మేళన కెనరాబ్యాంకుతో కొనసాగుతాయా? | అవును, సిండికేట్ బ్యాంక్ అనుమతించిన రాయితీలు సమ్మేళన బ్యాంకులో తదుపరి పునరుద్ధరణ/సమీక్ష వరకు ఉన్న మంజూరు ప్రకారం కొనసాగుతాయి. తదుపరి పునరుద్ధరణ/సమీక్ష అనేది సమ్మేళనం తరువాత పరిశీలించి నిర్ణయించబడుతుంది. |
| 81 | సిండికేట్ బ్యాంకు నుండి పొందిన PMEGP లోను ద్వారా PMEGP రాయితీను విలీనం తరువాత, ఇంతవరకు రాలేని సబ్సిడీ స్థితి ఏమిటి? | సమ్మేళనం తరువాత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం PMEGP సబ్సిడీ అందుబాటులో ఉంటుంది. |
| 82 | అధోక్ లిమిట్, టెంపరరీ ఓవర్ లైన్, స్టాండ్ బై లిమిట్ మొదలగు స్వల్పకాలిక క్రెడిట్ సదుపాయాలు సమ్మేళనం తరువాత పొడిగించబడతాయా? | అవును, ఖాతాదారుల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరిట్ ప్రాతిపదికన సమ్మేళనం తరువాత ఈ సదుపాయలు పొడిగించబడతాయి |
| 83 | కెనరా బ్యాంకులోని సిండికేట్ బ్యాంక్ యొక్క నా ఎస్‌బి/లోను అకౌంట్‌లో కలెక్షన్ చెక్కులను ఉంచవచ్చా? | దయచేసి చెక్కులను సంబంధిత ఖాతా కలిగియున్న బ్యాంకుల బ్రాంచ్‌లలో జమ చేయండి. |
| 84 | నాకు రెండు బ్యాంకుల్లోని లోను అకౌంట్లు కలిగిఉన్నాను. ఇప్పుడు నేను ఏమి చేయాలి? | మంజూరు నిబంధనలు మరియు షరతుల ప్రకారం రెండు రుణాలు తిరిగి చెల్లించవలసి ఉంటుంది. |
| 85 | ఒక బ్రాంచి నుండి మరొక బ్రాంచ్‌కు లోను అకౌంట్ బదిలీ అవుతుందా? | లేదు, కష్టమర్ నుండి నిర్దిష్ట అభ్యర్థన మరియు కాంపిటెంట్ అథారిటీ యొక్క అనుమతి ఉంటే తప్ప. |
| 86 | ఒకవేళ కెనరా బ్యాంక్‌లో సర్వీసు ఛార్జీలు (ప్రొసెసింగ్ ఛార్జీలు, కమీషన్ మొ॥) ఎక్కువగా ఉన్నా ఇప్పటికే ఉన్న సిండికేట్ బ్యాంక్ ఋణగ్రహీతలు/ కష్టమర్లు ఛార్జీలు చెల్లించాలా? | లేదు, ప్రస్తుత క్రెడిట్ సదుపాయాలపై టెనబిలిటీ/టెనర్ వరకు ప్రస్తుత ఛార్జీలు కొనసాగుతాయి. సమ్మేళనం తరువాత బ్యాంక్ యొక్క మార్గదర్శకాల ప్రకారం ఫ్రెష్ లిమిట్స్ & ఛార్జీలు వర్తిస్తాయి |
| 87 | సిండికేట్ బ్యాంక్ కష్టమర్లు రిటైల్ లోన్సు కోసం సమ్మేళనం తరువాత ఎవరిని సంప్రదించాలి? | వినియోగదారులు రెండు బ్యాంకుల బ్రాంచ్‌లు/ ఆఫీస్‌లను సంప్రదించవచ్చు. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 88 | సిండికేట్ బ్యాంక్ ఆమోదించిన ప్రాజెక్ట్ల ప్రతిపాదనలకు కెనరా బ్యాంక్ ఫైనాన్స్ చేస్తుందా? | అవును. |
| 89 | ఒకవేళ ఒక బ్యాంకులో అకౌంట్ స్టాండర్డ్ గాను మరొక దానిలో నిరర్థక ఆస్తి(NPA)గాను ఉంటే పరిస్థితి ఏమిటి? | స్టాండర్డ్ అకౌంట్‌ను డీమ్డ్ నిరర్థక ఆస్తి(NPA)గా పరిగణించబడుతుంది. |
| 90 | వివిధ బ్యాంకుల నుండి పొందే లెటర్ ఆఫ్ క్రెడిట్ & ఎక్స్‌పోర్ట్ సదుపాయాలు స్థితి ఏమిటి? మేము క్రొత్త LC (లెటర్ ఆఫ్ క్రెడిట్) కోసం అభ్యర్థించవలసి ఉంటుందా లేదా అదే కొనసాగుతుందా? | గడువు ముగిసే వరకు ఇప్పటికే ఉన్న LC (లెటర్ ఆఫ్ క్రెడిట్)లు కొనసాగించబడతాయి, ఫ్రెష్ LC (లెటర్ ఆఫ్ క్రెడిట్) ని జారీ చేయవలసిన అవసరం లేదు. సమ్మేళన సంస్థ రెండు బ్యాంక్‌ల నిబద్ధతను గౌరవిస్తుంది |
| **ఇ** | **పెన్షన్ సంబంధిత విషయాలపై ప్రశ్నలు** | |
| 91 | పెన్షన్ పొందడానికి ఇప్పటికే ఉన్న సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో క్రొత్త అకౌంట్ తెరవాలా? | పెన్షన్ దారు కెనరా బ్యాంక్‌లో కొత్తగా పెన్షన్ అకౌంట్ తెరవవలసిన అవసరం లేదు. సమ్మేళనం తరువాత ఇప్పటికే ఉన్న సిండికేట్ బ్యాంక్ అకౌంట్‌ను కొనసాగించవచ్చు. |
| 92 | సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ కెనరాబ్యాంక్ బ్రాంచ్‌ల నుండి పెన్షన్ తీసుకోవచ్చా? | అవును. పెన్షనర్ కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ల నుండి పెన్షన్ పొందవచ్చు. అలాగే సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్‌ల నుండి పెన్షన్ పొందవచ్చు. |
| 93 | పెన్షనర్ పూర్వపు సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్ నుండి సమీప కెనరా బ్యాంక్ బ్రాంచ్‌కు పెన్షన్ అకౌంట్‌ను బదిలీ చేయవచ్చా? | అవును. పెన్షనర్ పెన్షన్ అకౌంట్‌ను పూర్వపు సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్ నుండి సమీప కెనరా బ్యాంక్ బ్రాంచ్‌కు బదిలీ చేయవచ్చు. |
| 94 | సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ ఫిజికల్/డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో సమర్పించవచ్చా? | అవును. సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ లైఫ్ సర్టిఫికేట్‌ను భౌతిక/డిజిటల్ రూపంలో కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో సమర్పించవచ్చు. |
| 95 | సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ పెన్షన్ స్లిప్‌ను కెనరా బ్యాంక్ బ్రాంచి నుండి పొందగలరా? | అవును. పెన్షనర్ కెనరా బ్యాంక్ యొక్క ఏ బ్రాంచ్ నుండైనా పెన్షన్ స్లిప్‌ను పొందవచ్చు |
| 96 | సిండికేట్ బ్యాంక్ పెన్షనర్ ఫారం-16ను కెనరా బ్యాంక్ బ్రాంచి నుండి పొందగలరా? | ప్రస్తుత సంవత్సరానికి ఫారం 16 కోసం మీ ఖాతా కలిగియున్న బ్రాంచ్‌ను సందర్శించండి. |
| **ఎఫ్** | **ఇన్సూరెన్స్ సంబంధిత విషయాలపై ప్రశ్నలు** | |
| 97 | పాలసీ హోల్డర్/మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్ అయిన నన్ను సమ్మేళన బ్యాంకు ఎలా ప్రభావితం చేస్తుంది? | దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా ఖాతాదారులు తమ అవసరాలకు అనుగుణంగా ప్రయోజనాలు పొందుతారు. |
| 98 | ఇన్సురెన్స్ పాలసీ కొనసాగించడం కొరకు కస్టమర్ ఏమైనా చేయాలా? | సమ్మేళనం చేసిన బ్యాంకులో ఖాతాదారులు వ్యాపార సేవలను యధాప్రకారం పొందుతారు. |
| 99 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా ప్రస్తుత లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు ఏమవుతాయి? | మీ ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును సకాలంలో చెల్లించినట్లయితే, సమ్మేళనం తరువాత కూడా మీ పాలసీలు అమలులో ఉంటాయి. |
| 100 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ/పాలసీల సేవలను ఎవరు అందిస్తారు? | బ్యాంక్‌ల సమ్మేళనం తరువాత కూడా మీ బ్యాంక్ బ్రాంచ్ మీ పాలసీల కు సంబంధించిన సేవలను అందిస్తుంది. మీ ఇన్సూరెన్స్ పాలసీలకు ఉత్పన్నమయ్యే ఏదైనా సేవ సంబంధిత ఫిర్యాదులను **insurancecomplaints@canarabank.com**కు ఇమెయిల్ ద్వారా తెలియచేయండి. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 101 | సిండికేట్ బ్యాంక్‌లోని ప్రస్తుత లైఫ్ ఇన్సురెన్స్ రిలేషన్‌షిప్ పోయినట్లయితే పాలసీదారునికి తెలియచేయబడుతుందా? | రెగ్యులేటర్ సూచించిన ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం సిండికేట్ బ్యాంక్ యొక్క ఏదైనా బీమా ఒప్పందాన్ని ముగించే ముందు పాలసీదారునికి ముందుగానే తెలియజేయబడుతుంది. |
| 102 | నా సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నుండి ప్రతి నెల తీసివేసే నా SIP వాయిదాల పరిస్థితి ఏమిటి? | మీరు అదే కొనసాగించవచ్చు. |
| 103 | సమ్మేళనం తరువాత కెనరా బ్యాంక్ యొక్క లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీసు ప్రొవైడర్ ఎవరు? | సమ్మేళన బ్యాంకులో కొత్త లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీను కెనరా హెచ్ఎస్‌బిసి ఓబిసి లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ ద్వారా సేవలు అందిస్తుంది. |
| 104 | నా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలను కెనరా బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలకు పోర్ట్ చేయవచ్చా? | లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల పోర్టబిలిటీ పై రెగ్యులేటర్ ఇంకా అనుమతి ఇవ్వలేదు. |
| 105 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా ప్రస్తుత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ/పాలసీలకు(Synd Arogya) బ్యాంకుల సమ్మేళనం తరువాత ఏమి జరుగుతుంది? | సమ్మేళనం తరువాత కూడా మీ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ప్రస్తుత కాలానికి అమలులో ఉంటాయి. పాలసీలు పునరుద్ధరణ సమయంలో, మెరుగైన ప్రయోజనాలతో ప్రత్యమ్నాయ సర్వీస్ ప్రొవైడర్ పోర్ట్ చేయబడతాయి. |
| 106 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ సర్వీసు/పునరుద్ధరణ ఎవరు చేస్తారు? | సమ్మేళనం తరువాత కూడా మీ పాలసీలకు మీ బ్రాంచ్ ద్వారా సేవలు అందించబడతాయి. మీ ఇన్సూరెన్స్ పాలసీలకు సంబంధించి ఉత్పన్నమయ్యే ఏదైనా సేవ సంబంధిత ఫిర్యాదుల కోసం, మీరు మాకు **insurancecomplaints@canarabank.com** కు ఇమెయిల్ చేయవచ్చు |
| 107 | సమ్మేళనం తరువాత కెనరా బ్యాంక్‌లో హెల్త్ ఇన్సూరెన్స్ సర్వీసు ప్రొవైడర్లు ఎవరు? | ప్రస్తుతం కెనరా బ్యాంక్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ సేవలను **HDFC Ergo Health Insurance Ltd** వారు అందిస్తున్నారు. ఈ విషయంలో ఏవైనా మార్పులు ఉంటే నిర్ణీత సమయంలో తెలియజేయబడతాయి. |
| 108 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలు సమ్మేళనం తరువాత ఏమవుతాయి? | పాలసీ వ్యవధి వరకు మీ పాలసీలు ప్రస్తుత బీమా సంస్థ ద్వారా సేవలను కొనసాగిస్తాయి. కెనరా బ్యాంక్‌తో అనుబంధించబడిన బీమా సంస్థలు పునరుద్ధరణలను అందిస్తాయి. |
| 109 | సిండికేట్ బ్యాంక్ యొక్క ప్రస్తుత జనరల్ ఇన్సూరెన్స్‌తో సంబంధాన్ని తెంచుకుంటే పాలసీ హోల్డర్‌కు తెలియచేయబడుతుందా? | రెగ్యులేటర్ సూచించిన ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం సిండికేట్ బ్యాంక్ యొక్క ఏదైనా ఇన్సూరెన్స్ ఒప్పందాన్ని ముగించే ముందు సిండికేట్ బ్యాంక్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పాలసీ హోల్డర్‌కు ముందుగానే తెలియజేయబడుతుంది |
| 110 | సమ్మేళనం తరువాత కెనరాబ్యాంక్ యొక్క జనరల్ ఇన్సూరెన్స్ సర్వీస్ ప్రొవైడర్లు ఎవరు? | జనరల్ ఇన్సూరెన్స్ సేవలు వీటి ద్వారా అందించబడతాయి.<br>- ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కో లిమిటెడ్<br>- బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్<br>- టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ |
| 111 | నా జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలను కెనరాబ్యాంక్ అందించే జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలకు పోర్ట్ చేయవచ్చా? | రెగ్యులేటర్ సూచించిన పోర్టింగ్ మార్గదర్శకాల ప్రకారం మరియు పునరుద్ధరణలలో పై ఇన్సూరెన్స్ పార్టనర్ యొక్క పూచీకత్తు నిర్ణయం ప్రకారం మీరు కెనరా బ్యాంక్ బీమా భాగస్వాములతో మీ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలను పోర్ట్ చేయవచ్చు. |
| 112 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన నా ప్రస్తుత మ్యూచువల్ ఫండ్ (SIP/STP) సమ్మేళనం తరువాత ఏమవుతుంది? | మీ ప్రస్తుత మ్యూచువల్ ఫండ్(SIP/STP) సహా మీరు వాటిని కలిగిఉండాల నుకునే వరకు ఇప్పటికే ఉన్న ఫండ్ హౌస్‌తో కొనసాగుతుంది |
| 113 | సిండికేట్ బ్యాంక్ ద్వారా చేసిన మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్‌లకు ఎవరు సర్వీసు అందిస్తారు? | మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడుల సేవలను సంబంధిత ఫండ్ హౌస్‌లు అందిస్తాయి. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 114 | సమ్మేళనం తరువాత కెనరా బ్యాంక్‌లో ఇన్వెస్ట్‌మెంట్‌కు ఏ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అందుబాటులో ఉంటుంది? | Canara Robeco Mutual Fund |
| 115 | సిండికేట్ బ్యాంక్ అమ్మిన పాలసీలు/ మ్యూచువల్ ఫండ్ యూనిట్ల గురించి ఏవైనా ఫిర్యాదుల కోసం నేను ఎవరిని సంప్రదించాలి? | ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్స్ రెండింటికి సంబంధించి ఏదైనా సేవా సంబంధిత సమస్యల కోసం మీరు insurancecomplaints@ canarabank.com కు మెయిల్ పంపవచ్చు. |
| 116 | సిండ్ ఆరోగ్య పాలసీ 31 మార్చి 2020 పునరుద్ధరణకు ఏవైనా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేశారా? | ఇప్పటికే జారీ చేసిన పాలసీలు అమలులో ఉంటాయి మరియు బీమా సంస్థ గడువు తేది వరకు సేవలందిస్తుంది 01-04-2020 తరువాత తాజా విధానాలు మరియు పునరుద్ధరణ ప్రత్యమ్నాయ సర్వీస్ ప్రొవైడర్ ద్వారా అందచేయబడతాయి. |
| 117 | కెనరా బ్యాంక్ అందించే లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్లు సిండికేట్ వినియోగదారులకు సమ్మేళనం తరువాత లభిస్తాయా? | కెనరా బ్యాంక్ అందించే ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్‌ల అన్ని ఉత్పత్తులు సమ్మేళన బ్యాంకు వినియోగదారులందరికి అందుబాటులో ఉంటాయి. |
| 118 | కెనరా బ్యాంక్ అందించే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్లు సిండికేట్ వినియోగదారులకు సమ్మేళనం తరువాత లభిస్తాయా? | కెనరా బ్యాంక్ అందించే ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్‌ల అన్ని ఉత్పత్తులు సమ్మేళన బ్యాంకు వినియోగదారులందరికి అందుబాటులో ఉంటాయి. |
| 119 | కెనరా బ్యాంక్ అందించే జనరల్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్లు సిండికేట్ వినియోగదారులకు సమ్మేళనం తరువాత లభిస్తాయా? | కెనరా బ్యాంక్ అందించే ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్‌ల అన్ని ఉత్పత్తులు సమ్మేళన బ్యాంకు వినియోగదారులందరికి అందుబాటులో ఉంటాయి. |
| 120 | కెనరా బ్యాంక్ అందించే మ్యూచువల్ ఫండ్ ప్రొడక్ట్లు సిండికేట్ వినియోగదారులకు సమ్మేళనం తరువాత లభిస్తాయా? | కెనరా బ్యాంక్ అందించే ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్‌ల అన్ని ఉత్పత్తులు సమ్మేళన బ్యాంకు వినియోగదారులందరికి అందుబాటులో ఉంటాయి. |
| 121 | సిండికేట్ బ్యాంక్‌లో నా ఎడ్యుకేషనల్ లోను కోసం గ్రూప్‌లైఫ్ పాలసీను కొన్నాను, సమ్మేళనం తరువాత పాలసీ ఏమవుతుంది? | సంబంధిత ఇన్సూరర్ ద్వారా అమలులలో ఉన్న గ్రూప్ పాలసీలు గడువు ముగిసేవరకు కొనసాగించబడతాయి మరియు సర్వీసు అందిచబడతాయి. క్రొత్త పాలసీలను సమ్మేళన బ్యాంకు అసోసియేట్ పార్టనర్ ద్వారా పొందగల రు |
| 122 | నాకు టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ వద్ద జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయి. అవి సమ్మేళనం తరువాత కొనసాగుతాయా? | అవును |
| 123 | కెనరా బ్యాంక్‌తో జతకట్టిన ఇన్సూరెన్స్ మరియు మ్యూచువల్ ఫండ్ కంపెనీల పాలసీలు కొనుగోలుకు నేను ప్రత్యేకంగా అకౌంట్ తెరువాలా? | అవసరం లేదు. ఇప్పటికే ఉన్న ఖాతా సరిపోతుంది. |
| 124 | సిండికేట్ బ్యాంక్ నుండి కొన్న లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్ల సంబంధించిన క్లెయిమ్‌లు/సహాయం కొరకు సమ్మేళనం తరువాత ఎవరిని సంప్రదించాలి? | సంబంధిత ఇన్సూరెన్స్ సర్వీస్ ప్రొవైడర్ అటువంటి క్లెయిమ్‌లకు సేవలందిస్తారు. సమ్మేళనం తరువాత కూడా సిండికేట్ బ్యాంక్ కస్టమర్ల ఫిర్యాదులకు/ సమస్యలకు మేము సహాయం చేస్తాం. మీ ఫిర్యాదును/ సమస్యలను పరిష్కరించడంలో మీకేమైనా అడ్డంకులు ఎదురైతే దయచేసి మమ్మల్ని insurancecomplaints@canarabank.com సంప్రదిచండి. |

| క్రమ సంఖ్య | తరచుగా అడిగే ప్రశ్నలు /సందేహాలు | సమాధానాలు/జవాబులు |
|---|---|---|
| 125 | **సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్(PMJJBY & PMSBY) నా అకౌంట్‌కు మే 2020లో ఆటో డెబిట్ అవుతుందా?** | మీరు అర్హులయినట్లయితే ఈ సదుపాయం వర్తిస్తుంది |
| 126 | **PMJJBY & PMSBY యొక్క క్లెయిమ్‌ల పరిష్కారం ఎలా ఉంటుంది?** | **DFS** మార్గదర్శకాల ప్రకారం నియమించబడిన ఇన్సూరెన్స్ కంపెనీలు సదరు క్లెయిమ్‌లను పరిష్కరిస్తాయి. |
| 127 | **నాన్ సెటిల్‌మెంట్ క్లెయిమ్‌ల కొరకు కస్టమర్లు ఎక్కడ సంప్రదించాలి?** | అవసరమయినట్లతే మీ బ్యాంకు యొక్క సమీప బ్రాంచ్‌ను సంప్రదించవలెను. కస్టమర్లు ఫిర్యాదుల కొరకు **sssclaims@canarabank.com**కు మెయిల్ పంపవచ్చు. |
| 128 | **PMJJBY & PMSBY సంబంధించి ఫిర్యాదుకు కస్టమర్లు ఎక్కడ సంప్రదించాలి?** | కస్టమర్ సమ్మేళన బ్యాంకు యొక్క సమీప బ్రాంచ్‌ను సంప్రదించవలెను. **PMJJBY & PMSBY** సంబంధించి ఏవైనా ఫిర్యాదుల కోసం అతను /ఆమె **insurancecomplaints@canarabank.com**కు మెయిల్ పంపవచ్చు. |
| 129 | **PMJJBY & PMSBY సర్వీసులను ఏ ఇన్సూరెన్స్ కంపెనీలు అందిస్తున్నాయి?** | ప్రస్తుతం కెనరాబ్యాంకు **PMJJBY** కోసం మెస్సర్స్ కెనరా హెచ్ఎస్‌బి సిఒబిసి లైఫ్ ఇన్సూరెన్స్ కో. మరియు **PMSBY** కోసం మెస్సర్స్ బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్‌తో జతకట్టింది.ఈ కంపెనీలు సమ్మేళన బ్యాంకు కస్టమర్లకు **PMJJBY & PMSBY** క్రింద సేవలను అందిస్తాయి. |